# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 39


# దేశరక్షణ: గ్రామీణులబాధ్యత

## జిల్లాసంచారంలో రివిన్యూమంత్రి ఉద్బోధ

రివెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు జిల్లాలో రెండురోజులపాటు యేకధం రద్దీగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేశరక్షణకృషిలో రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలను గూర్చి నివేదించడమే మంత్రిగారు తన పర్యటనలో ప్రధానోద్దేశ్యంగా పెట్టుకున్నట్లున్నది. మొట్టమొదట 26 తేది ఆదివారం సాయంత్రం 3 గంటలకు జిల్లాపరిషత్ భవనంలో సమితిరాజులు, శాసనసభ్యులు, జిల్లాఅధికార్లతో సమష్టిగా యేర్పాటు చేయబడిన సభలో మంత్రిగారు ప్రసంగించారు. ప్రారంభంలో జి. ప. అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మంత్రిగారికి స్వాగతవచనాలు పలికినతర్వాత జిల్లాకలెక్టరు శ్రీ శ్రావణకుమార్, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ శరణ్యాలు ముక్తసరిగా మాట్లాడారు – దేశరక్షణ కృషిలో జిల్లా స్థాయిలోని అధికార, అనధికారులు, "గ్రామరక్షకదళ, యువదళపథులు" చేయవల్సిన యేర్పాట్లుగురించి ప్రస్తావించారు.

అనంతరం శ్రీ ఆర్.ఎల్. రెడ్డి మొన్న 23 తేదిన నెల్లూరు జాతీయ ముస్లిమ్ ఫ్రంట్‌వారు జరిపిన సభాసందర్భంగా జాతీయరక్షణనిధికి స్థానిక ముస్లిమ్ ప్రముఖులు వసూలుచేసి తనవద్దవుంచిన రూ. 2532 లు కవర్‌లోవుంచి భద్రంగా రివెన్యూ మంత్రిగారికి సమర్పించారు.

తర్వాత రివెన్యూమంత్రిగారు సుదీర్ఘ వన్యానమే చేశారు. విశేషాలేమీలేవుకానీ వారు ప్రధానంగా దేశరక్షణ కృషిలో రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో జరగవల్సిన పనులనుగూర్చి వివరంగా చెప్పారు. 1962 లో చైనా దండయాత్ర జరిగినప్పుడు యేర్పాడి దరిమిలా మూలబడిన "గ్రామీణస్వచ్ఛంద సేవాదళాల"ను యిప్పుడు మళ్ళీ పునరుద్ధరించుకొని జాతీయ ఆస్తిపాస్తులను పరిరక్షించుకొంటూ నిత్యజాగృతితో కంకణం కట్టుకోవాలన్నారు. (కాగితాలమీద కన్పించే యీ "దళాల"పై ప్రభుత్వం యింకా నమ్మకం పెట్టుకొని వ్యవహరించడం చోద్యంగానేవుంది!) పెరటితోటల పెంపకం, అధికాహారోత్పత్తిలాంటి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టి జాతిజీవనాన్ని సంపన్నం చేసుకొన్నప్పుడే దేశంశక్తివంతమవుతుందన్నారు. ముఖ్యంగా జి.ప. అధ్యక్షులు, సమితిరాజులు, జిల్లాకలెక్టర్

—కొరవ 7 వ పేజీలో



మద్రాసు కారు ప్రమాదంలో

# సన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విషాద మరణం!



గూడూరుకళాశాల దాత, ప్రముఖ మైకావ్యాపారి, కోవూరువాసి అయిన శ్రీ సన్నపరెడ్డి కృష్ణారెడ్డిగారి ఏకైక పుత్రుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి 28 తేది రాత్రి మద్రాసులో కారుప్రమాదంలో ఘోర మరణానికి గురియైనాడు. శ్రీనివాసులురెడ్డి భౌతికకాయానికి 29 తేది మద్రాసులోనే అంత్యక్రియలుజరిగినవి.

శ్రీనివాసులురెడ్డి వయస్సు 32 సంవత్సరాలుంటుంది. ఎం. వి. పట్టభద్రుడు. మైకా వ్యాపారదక్షుడు. ముఖ్యంగా రష్యాలో మైకా వ్యాపా

—కొరవ 7 వ పేజీలో

# పెన్నబ్రిడ్జిమీద బస్‌క్రింద ఇరువురు దుర్మరణం!

29 తేది రాత్రి 9–30 గంటలప్పుడు కోవూరు నుండి ఇరువురు యానాదులతో వస్తుండిన ఒక రిక్షాను; ఆ వైపునుండే వస్తుండిన కావలి – నెల్లూరు బస్ (ఎ. పి. ఎజా. 2729) గుద్దుకోవడంతో రిక్షాలోని యిరువురు బస్‌క్రిందపడి అచ్చటికప్పుడే మరణించారని; రిక్షా త్రొక్కుతుండిన అరవ దొరస్వామి మాత్రం ప్రక్కకు పడినందున, ప్రాణాపాయం తప్పి, పెద్దాస్పత్రిలో కోలుకుంటున్నాడని తెలుస్తున్నది. ఈ దుస్సంఘటన పెన్న బ్రిడ్జిమీద జరిగింది.

బస్ డ్రైవరు షేక్ బాషా అరెస్టు గావింపబడినాడు. ఈబస్సు పసుపులేటి వెంకటరమణయ్యగారి పేరుతో వున్నదట. డి. ఎస్. పి., శ్రీ అతికిరెడ్డి, నవాబు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రంగప్ప, నవాబుపేట ఎస్. ఐ. శ్రీ రామమోహన్‌రావు గారలు దర్యాప్తు చేస్తున్నారు.

చనిపోయిన యిద్దరూ పురుషులు, మధ్యవయస్కులు; సినిమా చూచుటకు నెల్లూరుకు వస్తుండినారట. వారెవరైందీ యింతవరకు తెలియలేదు. —మా. వి.

# హైదరాబాదులేఖ

## పౌర రక్షణ: ధాన్యం లెవీ

యుద్ధవిరమణ జరిగినప్పటికీ, పౌరుల స్వరక్షణా ఏర్పాట్లను కొనసాగించాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. యుద్ధప్రాంతానికి చాలా దూరంలో వున్నప్పటికీ ఆంధ్రప్రభుత్వం యిలా నిర్ణయించడం సముచితం.

హైదరాబాదు, విశాఖపట్టణములలో బ్లాకౌట్ తొలగించివేశారు. కాని హోంగార్డులశిక్షణ రాష్ట్రమంతటా కొనసాగుతూ వుంటుంది. అంతేకాక రాజధానిలో నెలకు రెండువేలచొప్పున మొత్తం యిరవైవేల పౌరులకు పౌరరక్షణలో ప్రత్యేక తర్ఫీదు యిస్తారు. రాజధానిలోను, జిల్లా సబ్ డివిజనల్ కేంద్రాల్లోను రైఫిల్ షూటింగు తర్ఫీదు యిస్తారు. అయితే ఈ తర్ఫీదు తీసుకోదలచినవారు తలకొకరూపాయి నామమాత్రమైన ఫీజును చెల్లించాలి. ఈ తర్ఫీదు 15 రోజుల్లో, సమర్థులైన పోలీసు ఉద్యోగులు యిస్తారు. ఇందుకు అవసరమైనన్ని .22 రైఫిళ్ళు, గుండ్లు కేంద్రం నుంచి వచ్చాయి. ఇకముందు, ఇలారైఫిల్ శిక్షణ పొందినవారికే ఆయుధాల లైసెన్సు యిస్తారు.

ఈ రక్షణ ఏర్పాట్లుకాక వ్యవసాయోత్పత్తిని హెచ్చించేటందుకుకూడా ప్రభుత్వం నిశ్చయించిన విషయం పాఠకులకుతెలుసు. ఈ ఉద్యమంలో గ్రామ స్వచ్ఛంద సేవకదళాన్ని పూర్తిగా వినియోగించాలనికూడా మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రులందరు ఆయా జిల్లాలకు వెళ్లి జిల్లాపరిషత్తు పంచాయితీ సమితి అధ్యక్షులను కలుసుకొని యిందుకోసం తగుచర్యలు తీసుకుంటున్నారు.

ఆహారధరలు వస్తువుల ధరలు ఏమాత్రం హెచ్చకుండా చూడాలనికూడా బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం పట్టుదలవహించింది. వర్తకలోకం స్వచ్ఛందంగా కలిసివస్తేసరే, లేకపోతే ఏమైనాకాని చట్టబద్ధమైన కఠిన చర్యలు తీసుకొనియైనా ఈ నిశ్చయాన్ని అమలుచేయాలని ప్రభుత్వ సంకల్పం.

—కొరవ 7 వ పేజీలో


వింటే భారతం వినాలె
తింటే గారెలు తినాలి
మరి, త్రాగితే ?

నిర్మల కాఫీ త్రాగాలె!

ఇది మా మాటకాదు; అసంఖ్యాకులైన మా వినియోగదార్ల అభిప్రాయం.

అపురూపమైన మా రెడ్‌లేబిల్ పక్కపొడిని కూడా మరచిపోకండి!

నిర్మల కాఫీ వర్క్స్,
ట్రంకురోడ్డు (ఫోన్ : 280) నెల్లూరు



పురుగులు, తెగుళ్లనుండి పైర్లను రక్షించుకొని

రైతాంగం లాభపడాలి!

ఎన్నోరకాల పురుగులు, తెగుళ్లు పైర్లను నాశనంచేసి, రైతుకు తీరనినష్టాన్ని కల్గిస్తున్నాయి. వీటినుండి పైర్లనురక్షించి, పంటలను వృద్ధిచేసుకొని, రైతు లాభపడాలి; దేశానికి సహాయపడాలి

మాచే తయారుచేయబడిన

బి. హెచ్. సి. 5%, 10%; ఎండ్రిన్ 20%, థైల్ ట్రిన్ 18%; మాలసైడ్ 50% తెగుళ్లనివారణకు తిరుగులేకుండా పనిచేయగలవు.

గుణంలో మా మందులు శ్రేష్ఠతరమైనవని ప్రభుత్వం గుర్తించింది.
ISI (ఇండియన్ స్టాండర్డ్సు ఇన్‌స్టిట్యూట్) పరిగణ నిచ్చింది.

IS:1310

మా మందులు వాడండి : లాభపడండి.

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్సు(ప్ర)లిమిటెడ్
నవాబుపేట (ఫోన్ : 67) నెల్లూరు.

వ్యాపార వివరాలకు మా సోల్ సెల్లింగ్ ఏజంట్లు
ఆంధ్ర బోన్‌మీల్ కంపెనీ, నెల్లూరు
వారిని సంప్రతించండి.



యుద్ధరంగానికి పోతున్న భారత వీర జవానులకు దారిపొడవునా సంతోషాతిశయంతో పుష్పగుచ్ఛాలు, ప్రేమాభిమానాలు అందచేస్తున్న పంజాబ్ యువకులు, యువతులు.

# అవసరం ఇండియాతో- అభిమానం పాకిస్థాన్‌మీద - ఇదీ అమెరికా నీతి!

బ్రిటిష్ ప్రజలను ద్వేషించకుండా, బ్రిటిష్ పెత్తనాన్ని తొలగించుకున్నాము. అనాడు మనం నిరాయుధులం. అందు వలన మహాత్ముడిచ్చిన దివ్యాస్త్ర ప్రయోగంచేసి, స్వరాజ్యాన్ని పొందినాము. నేడు పాక్ ప్రజలను ద్వేషించకుండా పాక్ దుష్టులను తన్ని తరిమివేసినాము. ఆయుధాలున్నదిగనక వాటిని సద్వినియోగంచేసినాము. అనవృటికీ అహింసా పరమో



అమెరికా అధ్యక్షుడు
శ్రీ జాన్సన్
న్యాయాన్ని గుర్తించలేరా?

ధర్మః అని బుద్ధుడు పలికిన వచనాన్ని మనం మరువలేదు. అహింస తాత్పర్యం ద్వేషరాహిత్యమని గాంధీజీ మనకు తెలియచేసినాడు. తత్వవేత్త రాష్ట్రపతి అనంగతిని పునః స్మరణకు చెప్పినాడు. అవిధంగానే మనం నడచుకొంటినాము.

ఫలితం: బ్రిటిష్ పత్రికలు, రాజకీయ నేతలు ఇండియా-పాక్ యుద్ధంలో మనకే విధమైన ప్రతిపలాన్ని ముట్టజెప్పినదీ తెలుస్తూనేవున్నది. ఐరాసద్వారా 'యుద్ధ విరమణ' జరిగినతర్వాతకూడా పాక్ దుర్మార్గాలనో గమనించాము. అయినా మన ద్వేష రాహిత్య వర్తనకు ప్రతిఫలం మౌనం, శత్రు, ద్వేషమే.

అందుకని మనం ద్వేషం నేర్చుకుందామా? అది ఎన్నడూ జరగదు. భారతీయ సంస్కృతిలో ద్వేషంలేదు. ద్వేషం పగవారికీవద్దు. ద్వేషికి సర్వనాశనం తప్పదు- నేడో, రేపో, ఎల్లుండో! ఆమార్గం మనకు వద్దనేవద్దు.

ఐతే మరి ఈ ప్రపంచంలో మనం నీతిపరులమైవుంటూ బ్రతికేదెట్లా?ఒకటి- ద్వేషులకోసం క్రీసస్‌వలె ప్రార్థించడం: "ఓ ప్రభూ! అజ్ఞానులు వీరు. తామేంచేస్తున్నారో తమకు తెలియదు. వీరిని క్షమించు, తండ్రీ, క్షమించు". రెండు- మన నీతికితోడుగా శక్తిని అపారంగానం పాదించవలెను. ప్రపంచమేకమైవచ్చినా- పొరపాటున, తప్పిదారి-మనం ఎదిరించి గెల్వగలమనే విశ్వాసాన్ని మనకిచ్చేశక్తి కావలెను.

ఇంకొక ప్రశ్నవున్నది. మనం నీతిగా వుండగా, మనప్రక్కన దుష్టుని ఉన్నవుంటే ఎట్లా? మనప్రధాని మనకూ-పాక్ వారికీ సహజీవనం నీతిసూత్రమని పేర్కొన్నాడు. అవును. అదే శరణ్యం. అమెరికా-రష్యాలు అమార్గాన్నే అవలంబించి తమ్ము తాము రక్షించుకుని లోకానికి అణుశస్త్ర యుద్ధభీతినిమాన్పించినవి. అటంబాంబులు, హైడ్రోజన్‌బాంబులు, కోబాల్ట్‌బాంబులు, దూరంవెళ్ళే క్షిపణులను ధ్వంసంచేసే వాహనాలు, మిలిటరీ ప్రాముఖ్యంగల గ్రహచారం-ఇవన్నీ కలిసి సహజీవనాన్ని రష్యా-అమెరికాలకు (సమాన స్కంధులకు) నేర్పినవి. మరి మన పొరుగునవున్న పాకీకి సహజీవనాన్ని బోధించేదెవరు? వానిని కట్టుబాటుచేసేదెవరు?

ఆ రష్యా-అమెరికాలే చేయవలెను. అ రాజ్యాలకేమి పట్టింది?-అంటారా? ఏమీ పట్టకుంటే ఐరాసలో ఉభయులు యేక గ్రీవంగా 'అయూబ్‌ఖాన్ యుద్ధాన్ని' ఎందుకు ఆపించారు? దాగా నడిచినట్లు, ఒక్క ఫుల్‌స్టాప్-కామా కూడా మనకు

—తరువాత 10-వ పేజీలో

## లోకసంచారి

— మనశత్రువులకు టాంకులివ్వగలవారిని మనం విశ్వసించగలమా?

— మరొక శత్రువుకు కుటుంబీకులైన వారిని పూర్తిగా నమ్మగలమా?

మనవారనేవారు ఈలోకంలో లేరు!


చైనా ఈ విధంగా తయారైన కారణమేమి? చైనా శత్రువులుసైతం తమ నిజ స్వరూపాన్ని తెల్పుకోలేక సిగ్గుపడవలసిన దుర్గతికి హేతువు?

ఇక్కడ మనం ప్రస్తావించే చైనా ఎర్ర చైనా. మరొకచైనా మహామంచిగా కాలక్షేపం చేస్తున్నది. తన జనానికి జీవన ప్రమాణాన్ని పెంచింది. వెలుపలినుండి ఇకమీద సాయం అక్కర లేకుండానే స్వయంపోషక మవుతున్నది. రాజ్యం చిన్నదిగనక చక్కగా పరిపాలన-ఆర్థిక వ్యవస్థ కుదిరినవి. ఇంతేగాక, అమెరికా తదితర పాశ్చాత్యపక్షీయుల శిక్షణక్రింద చక్కా సైనిక - నౌకా - వైమానిక దళాల సముదాయం తయారైవున్నది. దీనికితోడై అమెరికన్ నౌకా-వైమానిక దళాలు సిద్ధమైనవంటే, ఎర్రచైనా పరిస్థితి అపాయకరమైపోతుంది. ఈసంగతి ఎర్రచైనా ఎరిగే కాబోలును, అర్భాటానికి మించి ఆచరణలో గొప్ప మిలిటరీ వ్యవహారం ఎక్కడా కన్పించదు.

ఇనవృటికీ ఎర్ర చైనా తనకు శక్తివున్నంతవరకు మనకు పీడాకారంగా తయారవుతున్నది. అటంబాంబును ప్రేల్చింది.

మనం ఆటంబాంబునిక చేయకతప్పదని మన పార్లమెంట్ సభ్యులనేకులనేసరికి అమెరికా ఆందోళన పడుతున్నదట. మన బాంబులు ఎర్రచైనామీద పడితే మంచిదే గాని పాకిస్తానమీద పడితేనో? తానిచ్చిన టాంకులను, యుద్ధవిమానాలను పాక్ ప్రభువులు దుర్వినియోగం చేసినారని తెలిసికూడా అమెరికా బిగ్గరగా ఆక్షేపించలేదు. మొదట్లో అమెరికా బోక్కం కల్గింపకుంటే ఇన్నాళ్ళీ 'అయూబ్‌ఖాన్‌యుద్ధం' జరిగేదికాదు. ఇది జరిగిపోయినకథ. రేపు చైనాకోసం తయారైన భారత అణ్వస్త్ర

—తరువాత 8 వ పేజీలో



"సంఘములో అల్లకల్లోలములు లేకుండా చేయడమే మీ ప్రథమ కర్తవ్యము."

— లాల్‌బహదూర్‌శాస్త్రి.

1. పొరుగువారి కుటుంబమును, ఆస్తిని, మతమును గౌరవించండి.
2. దుండగీడుల బారినుండి కాపాడుకోండి.
3. పుకారులను చెవిని పెట్టవద్దు.

జయము నిశ్చయముగా మనదే

D.A 65/307 Telugu.

